



అర్జున్ సమాచారం

PRGI NO: TGTEL/25/A5314

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్








మంచిర్యాల హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaachaaram.com | గురువారం 6, ఆగస్టు 2026 | సంపుటి :1 సంచిక : 208 | పేజీలు : 8 , వెల.2.00


# కేంద్రమంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ..

# కీలక అంశాలపై చర్చ



## సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ

### మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని కోరారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈరోజు (బుధవారం) ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఇవాళ పలువురు కేంద్రమంత్రులను సీఎం కలవనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి షెడ్యూల్ బిజీబిజీగా ఉంది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో.. సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు.ఈ సమావేశంలో తెలంగాణ అభివృద్ధి



గురించి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు, రహదారులకు శాఖాపరమైన అనుమతులపై కేంద్రమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, ఎస్ఆర్ఎస్పీ ఆర్ డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు పాల్గొన్నారు.



ఖర్చు ఎవరో ఒకరు

## భరించాల్సిందే.. యూపీఐ చార్జీలపై ఆర్‌బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు..

యూపీఐ లావాదేవీలపై భవిష్యత్తులో ఛార్జీలు విధించే అవకాశాలపై చర్చ జరుగుతున్న వేళ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను దీర్ఘకాలం కొనసాగించాలంటే దానికి అయ్యే ఖర్చును ఎవరో ఒకరు భరించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం యూపీఐ సేవలను ప్రభుత్వం సబ్సిడీల ద్వారా ప్రోత్సహిస్తోందని, అందువల్ల వినియోగదారులకు ఎలాంటి ఛార్జీలు లేకుండా సేవలు అందుతున్నాయని సంజయ్ మల్హోత్రా తెలిపారు.

2



డయల్ 112 ప్రారంభం..

## అందుబాటులోకి 18 రకాల సేవలు..

తెలంగాణలో డయల్ 112 సేవలను రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడారు. డయల్ 112 ద్వారా 18 రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. న్యాయసాయం, వైద్యసాయం, సైబర్‌సాయం అనేక సమస్యల పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గమని వ్యాఖ్యానించారు. డయల్ 112కు ఫోన్ చేసినప్పుడు పోలీసులు దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేశారు.

2



2

భద్రతా బలగాలు సంయమనంతో

## ఉండాలి.. జెన్ జీ నిరసనలపై సుప్రీం కోర్టు

'సంసద్ చలో' మార్చ్‌లో ఉద్రిక్తతలపై సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఆందోళనల వేళ పోలీసులు, భద్రతా బలగాలు సంయమనం పాటించాలని స్పష్టం చేసింది. యువత రాళ్లు విసిరినా కఠినంగా వ్యవహరించవద్దని పేర్కొంది.

నీటి విషయంలో అన్యాయం

## జరిగితే తెలంగాణ ఊరుకోదు: హరీశ్ రావు



2

ఈనెల(ఆగస్టు) 18న జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(+=వీదీ) సమావేశం అజెండాపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులను సమీక్షించాలని సమావేశ అజెండాలో చేర్చారని ఆరోపించారు.



పార్లమెంట్‌లో

## గందరగోళంపై కేంద్రం సమాలోచనలు.. ప్రత్యేక సమావేశాలకు ఛాన్స్!

వార్త 2లో

ఆర్ఎస్ ప్రవీణ్.. కల్వకుంట్ల

## కుటుంబానికి ఊడిగం చేస్తున్నారు



2

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ డస్ట్ బిన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ టిష్యూ పేపర్ అంటూ వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే అర్హత ప్రవీణ్‌కు ఎక్కడిదని ప్రశ్నించారు. కేసీఆర్ కాళ్లు మొక్కి ఒకే పోస్టులో ఏడు సంవత్సరాలు ఉన్నారని ఆరోపించారు.

సీజేపీ ఎన్నికల్లో పోటీ

## చేయనుందా.. క్లారిటీ ఇచ్చిన అభిజీత్ దీప్కే



2

జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అభివృద్ధికి

## కేంద్రం కట్టుబడి ఉంది: మోదీ

ఢిల్లీ,

జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు. ప్రతి పౌరుడు వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఆర్టికల్స్ 370, 35(ూ) రద్దుతో కొత్త అధ్యాయం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లో మౌలిక సదుపాయాలను విస్తరిస్తున్నామని ప్రధాని వెల్లడించారు. విద్య, వైద్యం, క్రీడలు, పారిశ్రామిక రంగాల్లో అవకాశాలు పెరిగాయని చెప్పుకొచ్చారు. మహిళలు, అణగారిన వర్గాలకు పూర్తిగా రాజ్యాంగ హక్కులు కల్పిస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి నేడు. ఈ సందర్భంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ప్రధాని పోస్టు పెట్టారు



2



## రంగనాథ్ సంతకం ఫోర్జరీ.. 8 కాలేజీలపై కేసు

# కేంద్రమంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ.. కీలక అంశాలపై చర్చ



## సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని కోరారు.

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈరోజు (బుధవారం) ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఇవాళ పలువురు కేంద్రమంత్రులను సీఎం కలవనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి షెడ్యూల్ బిజీబిజీగా ఉంది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో.. సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ అభివృద్ధి గురించి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు, రహదారులకు శాఖాపరమైన అనుమతులపై కేంద్రమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, ఎస్ఆర్వీ ఆర్ డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు పాల్గొన్నారు.

### కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ..

కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ భేటీ అయ్యారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపునకు మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని సీఆర్ పాటిల్‌ని కోరారు. 148 మీటర్ల ఎత్తు నిర్మాణానికి గతంలోనే ఆ రాష్ట్రం అంగీకరించిన విషయాన్ని సీఎం వివరించారు. 150 మీటర్ల ఎత్తుతో నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. 150 మీటర్లకు పెంచినా ముంపు 1000 హెక్టార్లలోపు ఉంటుందని తెలిపారు. తుమ్మిడిహెట్టి నిర్మాణంతో ఎత్తిపోతల ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని వివరించారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఖర్చు ఎవరో ఒకరు భరించాల్సిందే.. యూపీఐ చార్జీలపై ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు..

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

యూపీఐ లావాదేవీలపై భవిష్యత్తులో ఛార్జీలు విధించే అవకాశాలపై చర్చ జరుగుతున్న వేళ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను దీర్ఘకాలం కొనసాగించాలంటే దానికి అయ్యే ఖర్చును ఎవరో ఒకరు భరించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం యూపీఐ సేవలను ప్రభుత్వం సబ్సిడీల ద్వారా ప్రోత్సహిస్తోందని, అందువల్ల వినియోగదారులకు ఎలాంటి ఛార్జీలు లేకుండా సేవలు అందుతున్నాయని సంజయ్ మల్హోత్రా తెలిపారు. అయితే, డిజిటల్ చెల్లింపుల మౌలిక వసతులు, సాంకేతిక నిర్వహణ, భద్రత వంటి అంశాలకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఆ ఖర్చును ఎవరో ఒకరు భరించాల్సి ఉంటుందని అన్నారు. అయితే ఇప్పుడే ఆ ఛార్జీల గురించి మాట్లాడడం తొందరపాటు అవుతుందన్నారు. కాగా, ఇప్పటికే పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టంలో మార్పులు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. వ్యాపార సంస్థలు స్వీకరించే కొన్ని యూపీఐ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (వీణ=) విధించాలని భావిస్తోంది. అయితే తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదు. రూ.2 వేల కంటే ఎక్కువ విలువైన వ్యాపార లావాదేవీలపై మాత్రమే స్వల్ప ఎమ్‌డీఆర్ విధించే అవకాశం ఉందని తెలుస్తోంది. వ్యక్తుల మధ్య జరిగే సాధారణ యూపీఐ నగదు బదిలీలపై ఎలాంటి ప్రభావమూ ఉండదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

## డయల్ 112 ప్రారంభం.. అందుబాటులోకి 18 రకాల సేవలు..

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణలో డయల్ 112 సేవలను రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడారు. డయల్ 112 ద్వారా 18 రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. న్యాయసాయం, వైద్యసాయం, సైబర్‌సాయం అనేక సమస్యల పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గమని వ్యాఖ్యానించారు. డయల్ 112కు ఫోన్ చేసినప్పుడు పోలీసులు దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేశారు.

**డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేస్తాం..**

ఒకే వ్యవస్థలోకి పోలీస్, ఫైర్, అంబులెన్స్ సేవలు, ౧+×జజజ నుంచి డయల్ 112 సేవలను పర్యవేక్షిస్తామని డీజీపీ తెలిపారు. ప్రజల భద్రత, అత్యవసర స్పందన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు. డయల్ 112 ఫోన్ రాగానే కాలర్ లొకేషన్ కోసం అడ్వాన్స్ ఆల్స్ వాడుతున్నామని పేర్కొన్నారు. డ్రోన్ బెస్ట్ టెక్నికల్ సిస్టంను త్వరలోనే తెలంగాణ పోలీసులు ఉపయోగిస్తారని వివరించారు. డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేయబోతున్నామని చెప్పుకొచ్చారు. డయల్ 112 అనేది 3.0 వర్షన్‌గా ఉంటుందని తెలిపారు.

**టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తెస్తాం..**

యువ ఏపీఎస్‌లు, ఏఐ టెక్నాలజీ వాడే వారిని ఇందులో భాగస్వామ్యం చేయబోతున్నామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు. బేసిక్ పోలీసింగ్ లాగా టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తీసుకువస్తున్నామని వ్యాఖ్యానించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ టవర్ - దీలో రెండు ఫ్లోర్‌లను డయల్ 112కి కేటాయించామని తెలిపారు. డయల్ 100ను 2013లో కొంపల్లిలో +ఎఖ వారి సాయంతో ప్రారంభించామని ప్రస్తావించారు. వివిధ అత్యవసరాలకు ఒకే నంబర్ ఉండాలని గతంలో కేంద్రప్రభుత్వం సూచించిందని వెల్లడించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టెక్నికల్ డెవలప్‌మెంట్ చేస్తూ వచ్చామని అన్నారు. ఇటీవల ఏఐ వచ్చాక అనేక పనులు సులువుగా అయిపోతున్నాయని డీజీపీ ఆనంద్ వెల్లడించారు.

## భద్రతా బలగాలు సంయమనంతో ఉండాలి.. జెన్ జీ నిరసనలపై సుప్రీం కోర్టు

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

'సంసద్ చలో' మార్చ్‌లో ఉద్రిక్తతలపై సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఆందోళనల వేళ పోలీసులు, భద్రతా బలగాలు సంయమనం పాటించాలని స్పష్టం చేసింది. యువత రాళ్లు విసిరినా కఠినంగా వ్యవహరించవద్దని పేర్కొంది. కౌన్సెలింగ్ ఇచ్చి శాంతింపజేయడమే ప్రభుత్వాల బాధ్యత అని సుప్రీంకోర్టు పేర్కొంది. జులై 20న 'సంసద్ చలో' మార్చ్‌లో హింసను ప్రేరేపించిన నిర్వాహకులపై చర్యలు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్లు తమ వాదన వినిపిస్తూ నిరసన సమయంలో హద్దుమీరిన వారిపై చర్యలు తీసుకోకపోతే ప్రమాదకరమై ఒరవడికి నాంది పలికినట్టు అవుతుందని హెచ్చరించారు. అయితే, నిరసనకారుల సమస్యను 'వినడమే' బలమైన ఆయుధమని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ప్రభుత్వం వైపు నుంచి దూకుడు ప్రదర్శిస్తే సామాజికంగా హింస మరింత పెరుగుతుందని కూడా సీజేఐ ధర్మాసనం హెచ్చరించింది. దారితప్పిన మూకలు రాళ్లు రువ్వినా యువతను శాంతింపజేయడానికే ప్రాధాన్యం ఇవ్వాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే తీవ్రమైన ప్రతిస్పందన సమాజంలో మంటలను మరింత పెంచుతుందని హెచ్చరించారు. అయితే, ఇటువంటి పరిస్థితులను ఎలా అదుపు చేయాలనే విషయంలో పోలీసులకే అనుభవం, అవగాహన ఉంటాయని కూడా ధర్మాసనం అభిప్రాయపడింది. శాంతియుత నిరసనలను ప్రోత్సహించాలని, పరిస్థితి చేయి దాటకుండా చూడాలని కూడా సర్వోతన్న న్యాయస్థానం సూచించింది. పిటిషనర్ల కేసును ఈ నిరసనలకు సంబంధించిన ఇతర పిటిషన్‌లతో ట్యాగ్ చేసింది.

## పార్లమెంట్‌లో గందరగోళంపై కేంద్రం సమాలోచనలు.. ప్రత్యేక సమావేశాలకు ఛాన్స్!

ఇంటర్నెట్ డెస్క్: పార్లమెంట్‌లో నెలకొన్న గందరగోళానికి తెరదించేందుకు కేంద్రం ముమ్మరంగా ప్రయత్నిస్తోంది. ప్రతిపక్షాల నినాదాల మధ్య లోక్‌సభ సమావేశమైన కొద్ది నిమిషాలకే వాయిదా పడిన అనంతరం.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు భేటీ అయ్యారు. పార్లమెంట్ హౌస్‌లోని రాహుల్ ఛాంబర్‌లో సుమారు 50 నిమిషాల పాటు ఈ సమావేశం సాగింది. రాహుల్‌తో పాటు కాంగ్రెస్ ఎంపీలు ప్రియాంక గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, గౌరవ్ గొగోయ్ తదతర ముఖ్యులు పాల్గొన్నారు.

ఆ అభ్యర్థనను తిరస్కరించిన రాహుల్

ఈ భేటీలో వివాదాస్పద డీలిమిటేషన్ బిల్లు, ఫారిన్ కంట్రిబూషన్ రెగ్యులేటింగ్ యాక్ట్(ఖీజ=ూ) సవరణ బిల్లుపై ప్రధానంగా చర్చలు జరిగినట్టు సమాచారం. అయితే.. రిజిజు అభ్యర్థనను రాహుల్ పూర్తిగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. అయోధ్య రామ మందిరంలో జరిగిన విరాళాల చోరీ ఆరోపణలపై చర్చ, అలాగే ఢిల్లీలో జులై 20న జరిగిన నిరసనల సందర్భంగా విద్యార్థులపై పోలీసుల చర్యకు సంబంధించి హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేసే వరకు సభలో కార్యకలాపాలను అడ్డుకుంటామని రిజిజుతో రాహుల్ చెప్పినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. రాహుల్‌తో భేటీ అనంతరం కిరణ్ రిజిజు.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సమావేశం అయ్యారు. ఆ తర్వాత అఖిలేష్ యాదవ్ సహా ఇతర విపక్ష నేతలతోనూ రిజిజు భేటీ అయ్యే అవకాశముంది. సభ సజావుగా సాగేందుకు చేపట్టాల్సిన చర్యలపై ప్రధానంగా దృష్టి సారించిన కేంద్రం.. ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తోంది.

## నీటి విషయంలో అన్యాయం జరిగితే తెలంగాణ ఊరుకోదు: హరీశ్ రావు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఈనెల(ఆగస్టు) 18న జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(+=వీదీ) సమావేశం అజెండాపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులను సమీక్షించాలని +=వీదీ సమావేశ అజెండాలో చేర్చారని ఆరోపించారు. అజెండా వచ్చి వారం రోజులు గడిచినా ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏడు ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం అడిగితే అజెండాలో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఏపీ కోసమే +=వీదీ అజెండా ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించడం లేదని ఏపీ ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ ఇటీవల తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవాలని కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసిందని హరీశ్ తెలిపారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెడుతున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతులు తీసుకురాలేదని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. తెలంగాణకు తాగు, సాగునీరు దూరం చేసే కుట్ర జరుగుతోందని హరీశ్ ఆరోపించారు. రాష్ట్రానికి ద్రోహం జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. గురు దక్షిణ చెల్లించడం కోసం రేవంత్ మౌనంగా ఉన్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో చేతగాని ప్రభుత్వం ఉందని విమర్శించారు. నీటి విషయంలో అన్యాయం జరిగితే తెలంగాణ ఊరుకోదని హెచ్చరించారు. కాళేశ్వరం అనుమతులు రద్దు చేయడమంటే సగం తెలంగాణకు అన్యాయం చేయడమే అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనలో కృష్ణా జలాలను కూడా సరిగా వాడటం లేదని మాజీ మంత్రి విమర్శించారు. గోదావరిపై ఉన్న నీళ్లను ఎత్తిపోయడం లేదన్నారు. తెచ్చిన అనుమతులు కూడా ఇప్పుడు రద్దయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. సమ్మక్క బ్యారేజీకి అనుమతి ఇవ్వొద్దని ఏపీ చెబితే +=వీదీలో పెట్టారని మండిపడ్డారు. బనకచర్ల, మల్లన్నసాగర్ కడతారు కానీ.. సమ్మక్క బ్యారేజీ ఎందుకు వద్దని హరీశ్ రావు ప్రశ్నించారు.

## రంగనాథ్ సంతకం ఫోర్జరీ.. 8 కాలేజీలపై కేసు

హైదరాబాద్,



హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. దాదాపు ఎనిమిది ప్రైవేటు కాలేజీలు.. రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేశాయి. హైడ్రా పేరును దుర్వినియోగం చేస్తూ నకిలీ ఫైర్ ఎన్‌వోసీలను(చీూజ) సృష్టించిన కళాశాలలు.. వాటిని ఇంటర్మీడియట్ బోర్డుకు సమర్పించాయి. ఈ విషయం గుర్తించిన అధికారులు దీనిపై విచారణ చేపట్టగా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ చేసినట్లు నిర్ధారించారు. దీంతో నకిలీ పత్రాలు సమర్పించిన ఎనిమిది ప్రైవేట్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే ఈ ఘటనపై లేక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఫోర్జరీ, నకిలీ పత్రాల సృష్టి తదితర కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అలాగే, మాజీ ఫైర్ డీజీ నాగిరెడ్డి సంతకాలను కూడా ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు ఫోర్జరీ చేశాయి. నాగిరెడ్డి సంతకాలతో చీూజ పత్రాలు సృష్టించాయి. అయితే నాగిరెడ్డి స్థానంలో కొత్త ఫైర్ డీజీ రావడంతో ఈ వ్యవహారం బయటపడింది. నాగిరెడ్డి లేకపోయినప్పటికీ అతని పేరుతో సంతకాలు రావడంతో అధికారులు దర్యాప్తు చేపట్టారు.

## ఆర్ఎస్ ప్రవీణ్.. కల్వకుంట్ల కుటుంబానికి ఊడిగం చేస్తున్నారు: సంపత్ కుమార్



హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ డస్ట్ బిన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ టిష్యూ పేపర్ అంటూ వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే అర్హత ప్రవీణ్‌కు ఎక్కడిదని ప్రశ్నించారు. కేసీఆర్ కాళ్లు మొక్కి ఒకే పోస్టులో ఏడు సంవత్సరాలు ఉన్నారని ఆరోపించారు. ప్రవీణ్ కుమార్ జాతి ద్రోహి అని.. బీఎస్పీ పార్టీని కేసీఆర్ కాళ్ల దగ్గర పెట్టారని విమర్శించారు. ఐపీఎస్‌గా చేసిన వారు కూడా ఇలా ప్రవర్తించడం దారుణమని సంపత్ అన్నారు. కల్వకుంట్ల కుటుంబ మాయమాటల మత్తులో ఆర్ఎస్ ప్రవీణ్ ఉన్నారని... ఆ కుటుంబానికి ఊడిగం చేస్తున్నారని దుయ్యబట్టారు. లీగల్ నోటీసులు ఎప్పుడు పంపుతారో హరీశ్ రావుకు తెలియదా?.. అడ్వకేట్ ఉన్నారు కదా అని నోటీసులు పంపిస్తే ఎలా అని ప్రశ్నించారు. క్షుద్రపూజల ఆరోపణలపై హరీశ్ సమాధానం చెప్పాలని.. సమాధానం చెప్పకుండా నోటీసులు పంపడం విడ్డూరమని సంపత్ కుమార్ వ్యాఖ్యానించారు.

## సీజేపీ ఎన్నికల్లో పోటీ చేయనుందా.. క్లారిటీ ఇచ్చిన అభిజీత్ దీప్కే

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

నీట్ పేపర్ లీక్‌పై దేశవ్యాప్త ఉద్యమానికి నాయకత్వం వహించిన కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) రాజకీయ ఆరంగేట్రంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ విషయమై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తాజాగా క్లారిటీ ఇచ్చారు. పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారే ఉద్దేశం తమకు లేదని బుధవారం స్పష్టం చేశారు. నేరుగా ఎన్నికల బరిలోకి దిగేకంటే ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే ప్రెషర్ గ్రూప్‌గా కొనసాగుతామని పేర్కొన్నారు. మహారాష్ట్రలో తన మద్దతుదారులను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతానికి సీజేపీ ప్రెషర్ గ్రూప్‌గా కొనసాగుతుంది. భారత్‌కు ఇలాంటి వాటి అవసరం ఉంది' అని అన్నారు. అంతకుముందు, సీజేపీ టాప్ నాయకత్వం ఛత్రపతి శంభాజీ నగర్‌లో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించింది. ఈ నేపథ్యంలో సీజేపీ రాజకీయ ఆరంగేట్రం చేయొచ్చన్న అంచనాలు వచ్చాయి. వీటిని ఖండిస్తూ దీప్కే తాజాగా వివరణ ఇచ్చారు. దేశవ్యాప్తంగా తమ జెన్ జీ మద్దతుదారుల సలహాలు తీసుకున్నాకే తమ దీర్ఘకాలిక ప్రణాళికపై చర్యలు తీసుకుంటామని దీప్కే గతంలో పలు సందర్భాల్లో చెప్పారు. మొదట ఆన్‌లైన్ ఉద్యమంగా ప్రారంభమైన సీజేపీ ఆ తరువాత పేపర్ లీక్‌పై న్యూఢిల్లీలో క్షేత్రస్థాయిలో నిరసనకు దిగిన విషయం తెలిసిందే.

# విద్యారంగ సమస్యలపై దశలవారి పోరాటం

## 7న నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో నిరసనలు

## 12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు

## ఉపాధ్యాయ సంఘాల జెఏసి వెల్లడి

**హైదరాబాద్,**

ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటం నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిర్ణయించింది. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో యూఎస్‌పీసీ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని, వాటి పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు క్రమంగా మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డిమాండ్ల పరిష్కారానికి దశలవారీ పోరాటాలు నిర్వహించాలని యూఎస్‌పీసీ నిర్ణయించింది. ఆగస్టు 7న నల్ల బ్యాడ్జీలతో పాఠశాలల్లో భోజన విరామ సమయంలో నిరసనలు, పీఆర్సీ ప్రకటించేదాకా ప్రతిరోజూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని యూఎస్‌పీసీ పిలుపునిచ్చింది. ఆగస్టు 12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, తహసీల్దార్లకు మెమోరాండం, 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వేలాది మంది ఉపాధ్యాయులతో చలో అసెంబ్లీ నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అన్ని సంఘాలు ఐక్య పోరాటాలకు కలిసి రావాలని, ఉపాధ్యాయులు అందరూ సంఘాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం ఈ పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యా రంగానికి 15శాతం నిధుల కేటాయింపు హామీని విస్మరించారని, నాణ్యమైన విద్య పేరుతో పాఠశాలల కుదింపునకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిస్తున్నామని ఘనంగా ప్రకటించినప్పటికీ కేవలం యూకేజీ కే పరిమితం చేశారని, ప్రీ ప్రైమరీ తరగతులను మధ్యాహ్నం 12 గంటల వరకే నడపాలి. కానీ ప్రైవేటు పాఠశాలల్లో సాయంత్రం 4 వరకు ప్రీప్రైమరీ తరగతులు నడుస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలకు పంపితే మధ్యాహ్నం 12 తర్వాత తమ పిల్లలను ఎవరు చూసుకుంటారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారని వారు వాపోయారు. ప్రాథమిక విద్యకు అవరోధంగా ఉన్న జీవో 25ను సవరించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు టీచర్లు, 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక టీచర్‌ను నియమించాలని డిమాండ్ సీపీఎస్ రద్దు చేయాలని, మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, విద్యా శాఖ లో బీసీ, గిరిజన గురుకులాల టైంటేబుల్ మార్చాలని, మోడల్, ఎయిడెడ్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరారు. కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని, జీవో 190 అమలు చేయాలని, 5 వాయిదాల కరువు భత్యం (ఆం), పీఆర్సీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను ప్రతినెలా రూ. 2000 కోట్ల చొప్పున విడుదల చేయాలని, హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో అమలుకు చొరవ తీసుకోవాలని



చేశారు. నూతన జిల్లాలకు డీఈవో, రెవెన్యూ డివిజన్ కు ఒక డిప్యూటీ ఈవో, అన్ని మండలాలకు ఎంఈవో పోస్టులు మంజూరు చేయాలని, పీవో 2018 కి అనుగుణంగా సర్వీసు నిబంధనలు రూపొందించి పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 15 లోగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని, టెట్ లో సర్వీసు వెయిటేజీ ఇవ్వాలని, స్పెషల్ టెట్ ను స్జబెక్టు వారీ పేపర్లతో నిర్వహించాలని, సూచించారు. కార్యక్రమంలో చావ రవి, ఏ వెంకట్(టీఎస్ యూటీఎఫ్), సీహెచ్ అనీల్ కుమార్, ఎన్ తిరుపతి(టీపీటీఎఫ్), ఎం సోమయ్య, టీ లింగారెడ్డి(డీటీఎఫ్), కొమ్ము రమేష్ (బీటీఎఫ్), మేడి చరణ్ దాస్ (ఎస్సీ, ఎస్టీ టీఎఫ్), ఎస్ హరికిషన్ (టీటీఏ), బీ కొండయ్య (ఎంఎస్‌టీఎఫ్), వై విజయ కుమార్, రవీందర్ (ఎస్సీ, ఎస్టీ యూఎస్) పాల్గొన్నారు.

## శ్రీశైలం జలాశయానికి పెరుగుతున్న వరద

### ఎగువన వర్షాలతో కొనసాగుతున్న ప్రవాహం

**శ్రీశైలం,**

శ్రీశైలం జలాశయంలో నీటినిల్వలు వేగంగా పెరుగుతున్నాయి. ఐదు రోజుల కిందట ప్రవాహం మొదలై 820 అడుగుల నుంచి పెరుగుతూ వస్తున్న కృష్ణమ్మ.. సోమవారం సాయంత్రానికి 855.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం 92.048 టీఎంసీల నీరుంది. మంగళవారం సాయంత్రానికి వంద టీఎంసీలకు చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. సోమవారం జూరాల ప్రాజెక్టు నుంచి 2.21 లక్షల క్యూసెక్కులు శ్రీశైలానికి విడుదల చేశారు. రాత్రి సమయానికి శ్రీశైలానికి 1.55 లక్షల క్యూసెక్కులు వచ్చి చేరింది. రోజూ లక్ష క్యూసెక్కులకు పైగా ప్రవాహ ఉధృతి మరో నాలుగైదు రోజులు కొనసాగవచ్చని శ్రీశైలం డ్యాం సీఈ కబీర్ బాషా తెలిపారు. ఎగువన కర్ణాటకలో ఆలమట్టికి వరద కొనసాగుతోంది. ప్రస్తుతం డ్యాంలోకి 1,25,855 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. 1.50 లక్షల క్యూసెక్కులను వదులుతున్నారు. నారాయణపూర్‌కు 1,28,954 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా.. 1,40,880 క్యూసెక్కులు వదిలారు. వీటికి భీమా నది వరద జలాలు కలుస్తున్నాయి. దీంతో జూరాలకు మొత్తం 1.92 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ఎగువ నుంచి వచ్చే వరదను దృష్టిలో ఉంచుకొని 2,21,765 లక్షల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. తుంగభద్ర డ్యాంలోకి సోమవారం 57,785 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. తాగునీటి అవసరాల కోసం వివిధ కాలువలకు 1390 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 136 టీఎంసీల నిల్వలున్నాయి. ఎగువ నుంచి 900 క్యూసెక్కులు వస్తున్నాయి. పులిచింతలలో సోమవారం 28.91 టీఎంసీల నిల్వ ఉంది. ప్రకాశం బ్యారేజీలోకి 6958 క్యూసెక్కులు వస్తుంటే.. 6499 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.

## అంబులెన్స్ సిబ్బంది దాష్టీకం

### మృతదేహాన్ని మార్గమధ్యలో అడ్డుకున్న వైనం

### కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో వెలుగులోకి ఘటన

**మంచిర్యాల,**

కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న వేళ.. మృతదేహం తరలింపుపై అంబులెన్స్ సిబ్బంది వ్యవహరించిన తీరు తీవ్ర వివాదానికి దారితీసింది. ఇంటికి తీసుకెళ్తున్న మృతదేహాన్ని మార్గమధ్యలో అడ్డగించి, తిరిగి ఆస్పత్రికి తీసుకువచ్చి, తమ అంబులెన్స్‌లోనే వెళ్లాలని పట్టుబట్టడం చర్చనీయాంశమైంది. మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన ఈ ఘటన బాధితుల ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం ప్రకారం.. పట్టణంలోని పి.ఆర్. శంకరయ్య అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న వెలగపూడి నాగభూషణం (65) సోమవారం రాత్రి సుమారు 10.30 గంటలకు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో స్థానికంగా తమకు తెలిసిన అంబులెన్స్‌లో ఆయనను పట్టణంలోని వసుధ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లుగా నిర్ధారించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శవపరీక్షల అనంతరం మృతదేహాన్ని అప్పగించడంతో కుటుంబసభ్యులు అంబులెన్స్‌లో తీసుకెళుతుండగా.. ఆస్పత్రి వద్ద ఉండే అంబులెన్స్ సిబ్బంది ఆ వాహనాన్ని అడ్డుకున్నారు. మేం లైన్‌లో ఉన్నాం.. మా అంబులెన్స్‌లోనే డెడ్ బాడీని తీసుకెళ్లాలని తమతో వాగ్వాదానికి దిగారని మృతుని కుటుంబసభ్యులు తెలిపారు. అప్పటికే బయటకు వెళ్లిన తమ వాహనాన్ని బలవంతంగా తిరిగి ఆస్పత్రికి రప్పించారని.. అక్కడి నుంచి తమ అంబులెన్స్‌లో మృతదేహాన్ని తరలించారని పేర్కొన్నారు. ఆ సమయంలో ఇక్కడ అంబులెన్స్ పాయింట్ మాది.. ఇక్కడ మేమే సీనియర్లం.. మేం చెప్పిందే నడవాలి. మా తర్వాతే మీరు అంటూ బెదిరింపులకు పాల్పడ్డారని బాధిత కుటుంబసభ్యులు ఆరోపించారు. ఇటువంటి సున్నితమైన సమయంలో ఇలా జరగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## వర్షంలో ప్రజలకు సేవలందించిన పోలీసులు

### సకాలంలో స్పందించన వారికి సిపి సత్కారం

**నిజామాబాద్**

ప్రజాసేవే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని నిజామాబాద్ సీపీ సాయి చైతన్య అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాల సమయంలో ప్రజలకు సేవలందించిన ఆరో టౌన్ పోలీసు సిబ్బందిని సీపీ మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా సీపీ సాయిచైతన్య మాట్లాడుతూ సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రధాన రహదారి పై భారీగా వరద నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో టౌన్-6 ఎస్ఐ కే సందీప్ ఆదేశాలతో ఏఎస్ఐ జక్రయ్య, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా హుటాహుటిన స్పందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ను సమర్థవంతంగా నియంత్రించినట్లుగా సీపీ పేర్కొన్నారు. భారీ వర్షం నీరు కారణంగా డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో వరద నీటి ప్రవాహం రోడ్డుపై నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడగా దాన్ని గమనించిన పోలీస్ సిబ్బంది , సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసి జేసీబీల సహాయంతో ఉదయం నుండి సాయంత్రం వరకు డ్రైనేజీలను పూర్తిగా శుభ్రం చేయించినట్లు చెప్పారు. దీంతో రహదారిపై రాకపోకలు మళ్లీ ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అత్యంత అంకితభావంతో విధులు నిర్వహించిన 6 టౌన్ పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శాలువాలతో ప్రత్యేకంగా సత్కరించి, అభినందిస్తూ ప్రశంసించారు. ఇదే సేవాస్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ప్రజలకు అండగా నిలవాలని ఈ సందర్భంగా సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , ఆరవ టౌన్ ఎస్సై సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు చర్యలు

### జాగిలంతో పాన్‌షాపులు, కిరాణా దుకాణాల్లో తనిఖీలు

**రాజన్న సిరిసల్ల,**

రాజన్న సిరిసల్ల జిల్లాలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు పకడ్బందీ చర్యలు నిర్వహిస్తున్నట్లు నార్కోటిక్ పోలీసులు తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు పలు కిరాణా దుకాణాలు, పాన్ డబ్బాల్లో నార్కోటిక్ జాగిలంతో మంగళవారం తనిఖీ చేశారు. డ్రగ్స్, గంజాయి క్రయ, విక్రయాలపై పోలీసులకు వివరాలు తెలపాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాన్ షాపులు, కిరాణా దుకాణాలు, బస్టాండ్ లు వంటి ప్రజా రద్దీ ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాల్లో నార్కోటిక్ జాగిలాల సహాయంతో తరచూ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్ దెబ్బతింటుందని పేర్కొంటూ, వాటి దుష్పరిణామా లపై ప్రజలు, విద్యార్థులు, యువతలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ లేదా గంజాయి విక్రయం, రవాణా, వినియోగానికి సంబంధించిన సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్ లైన్ 8712671111కు తెలియ జేయాలని కోరారు. వివరాలు తెలిపిన వారి సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

## ఇవిఎం గోడౌన్లు తనిఖీ చేసిన కలెక్టర్

జగిత్యాల, సాధారణ తనిఖీలో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి, జగిత్యాల కలెక్టర్ బీ సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్‌లోని ఈవీఎంలను భద్రపరిచిన గోదాంను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బీ సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతీనెల ఈవీఎంలను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. గోడౌన్లోని యంత్రాల భద్రత, సీసీ కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించినట్లు పేర్కొన్నారు. గోదాం వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ పర్యవేక్షణలో జిల్లా అదనపు కలెక్టర్ బీ ఎస్ లత, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవ వేడుకలు

### బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై వివరణ

**పెద్దపల్లి,**

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడీల ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను నిర్వహించారు. కొలనూర్, నాంసానిపల్లి, గోపరపల్లి, హరిపురం గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను బాలింతలకు తెలియజేశారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలనే తాగించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లిపాలు శ్రేష్టమని తెలిపారు. పిల్లలకు అక్షర అభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను చేశారు. ఆయా గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచులు ప్లలె కనకయ్య, గంగిశెట్టి ప్రభాకర్, గారవేణి విజయ-నాగరాజు యాదవ్, మద్యవేని రవి యాదవ్, ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ, ఉప సర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, బొంగాని రాజయ్య గౌడ్, పాకాల కరుణాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, స్వశక్తి మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిండుకుండలా పోచారం ప్రాజెక్ట్

**నిజామాబాద్,**

నాగిరెడ్డి పేట మండలంలోని పోచారం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుకుని పొంగిపొర్లుతోంది. సోమవారం సాయంత్రానికి 1.575 టీఎంసీ ఉండినది. సోమవారం సాయంత్రం ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో ప్రాజెక్టులోకి వరద పెద్ద ఎత్తున ప్రారంభమైంది. మంగళవారం ఉదయం 8 గంటల నుండి పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండుకొని పొంగిపొర్లడం ప్రారంభించింది. ప్రాజెక్టు కెపాసిటీ 1.820 టీఎంసీ ఉండగా మంగళవారం ఉదయం నాటికి పూర్తి స్థాయిలో నిండుతోంది. ఎక్కువ ప్రాంతాల నుండి 8292 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి రావడంతో ప్రాజెక్టు భారీగా పొంగిపొర్లుతోంది. నాగిరెడ్డిపేట్ మండలానికి పెద్దది క్కుగా ఉన్న పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండుకోవడంతో నాగిరెడ్డిపేట్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక వానాకాలం పంటకు ఎలాంటి ఢోకాలేదని పేర్కొంటున్నారు.

## టీ కోసం వెళ్లొచ్చే సరికి ఇంట్లో దొంగతనం

**నిజామాబాద్,**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి అనంతరం తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. ఇంటి యజమాని అర్ధరాత్రి సమయంలో ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లి వచ్చేసరికి దొంగతనం జరిగినట్లుగా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. మూడో టౌన్ ఎస్ఐ హరిబాబు కథనం ప్రకారం.. నిజాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బా ప్రాంతానికి చెందిన సాయి అనే వ్యక్తి సోమవారం రాత్రి 12 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి రైల్వే స్టేషన్ వద్ద టీ తాగేందుకు వెళ్లాడు. తిరిగి గంట తర్వాత ఒకటింటికి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి, ఇంట్లోని వస్తువులన్నీ చిందరమందరంగా ఉండడంతో రెండు గంటల సమయంలో తనకు ఫోన్ చేశాడు. ఘటనా స్థలానికి వెళ్లి చూడగా మూడు తులాల బంగారం దొంగతనం జరిగినట్లు బాధితుడు వెల్లడించాడు. ఘటనా స్థలాన్ని నగర సీఐ శ్రీనివాస్ రాజ్ పరిశీలించి క్లూస్ టీం తో ఆధారాలు సేకరించినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు నిర్వహిస్తున్నట్లుగా ఎస్ఐ హరిబాబు వెల్లడించారు.

## కాళేశ్వరం విలువ తెలిసి వస్తోంది: కెటిఆర్

**హైదరాబాద్,**

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా గోదావరి జలాలు ఎదురెక్కడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు తన ప్రాముఖ్యతను మరోసారి నిరూపిస్తోందని అన్నారు. రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ వరద కాలువను పునరుజ్జీవింపజేస్తూ.. వరద కాలువలోని రాంపూర్, రాజేశ్వరరావుపేట పంప్‌హౌస్‌ల నుంచి నీటిని ఎత్తిపోసి సుమారు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తూ తెలంగాణ రైతుకు కాళేశ్వరం ప్రాజెక్టు భరోసాను ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా, ఈ నీటిని తమ పొలాల్లో చూస్తున్న తెలంగాణ రైతన్నలకు నిజాలేమిటో తెలుసని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ఆరోపణలు తిప్పికొట్టారు. ఎస్సారెస్పీకి కాళేశ్వరం జలాలు ఎదురెక్కుతున్న వీడియోను షేర్ చేశారు.

## కాళోజీ వర్సిటీలో కన్వీనర్ కోటా మెడికల్ సీట్లు

### వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తుకు నేడు అవకాశం

**వరంగల్,**

తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో కాంపిటెంట్ అథారిటీ కోటా (కన్వీనర్ కోటా) సీట్లలో ప్రవేశాల కోసం కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. క్వాలిఫై అయిన విద్యార్థులు ఆగస్టు 5 ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 12 సాయంత్రం 6 గంటల వరకు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సిటీ సూచించింది. సీట్ల మ్యాట్రిక్స్‌ను వెబ్ ఆప్షన్లకు ముందు ప్రత్యేకంగా ప్రకటిస్తామని పేర్కొంది. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునే ముందు ప్రాస్పెక్టస్‌ను పూర్తిగా చదివి, అర్హతలు, రిజర్వేషన్లు, అవసరమైన ధ్రువపత్రాలు, నిబంధనలను పరిశీలించి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది. పూర్తి వివరాలు, సమాచారం కోసం వెబ్‌సైట్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కోరింది. ఆన్‌లైన్ దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్లను తప్పకుండా అప్‌లోడ్ చేయాలి. నమోదు ప్రక్రియ ఒక్కసారి మాత్రమే ఉంటుంది. ప్రతి రౌండ్ కౌన్సెలింగ్‌కు మళ్లీ సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదు. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం తాత్కాలిక మెరిట్ జాబితా విడుదల చేస్తారు. అనంతరం వెబ్ ఆప్షన్లు, కౌన్సెలింగ్ షెడ్యూల్, సీట్ల మ్యాట్రిక్స్‌ను వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చేటప్పుడు కళాశాలల ప్రాధాన్యత క్రమాన్ని జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది.

## పొగాకు రైతుల కోసం అంటూ..జగన్ రాజకీయం

**ఏలూరు**

తన ఉనికిని కాపాడుకోవడానికి జగన్ పొగాకు రైతుల కోసం అంటూ రాజకీయ యాత్ర చేపడుతున్నారని మంత్రి కందుల దుర్గేశ్ విమర్శించారు. నిడదవోలు తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్‌లో తక్కువ ధరకు బియ్యం పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేద ప్రజలకు కూడా తక్కువ ధరకు నాణ్యమైన బియ్యం అందిస్తున్నా మన్నారు. గత ప్రభుత్వంలో సన్న బియ్యం ఇస్తామని చెప్పి అవి అడిగితే బూతులు తిట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఇది రైతు ప్రభుత్వమని... ధాన్యం కొనుగోలు చేసిన గంటల్లోనే నగదు జమ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# భీమారం మండలానికి సింగిల్ విండో ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి పత్రం అందజేత



**భీమారం(మంచిర్యాల),అర్జున్ సమాచారం, ఆగస్టు-5:**

భీమారం మండలానికి ప్రత్యేక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి డా. వివేక్ వెంకటస్వామిని కలిసి భీమారం మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి డా. వివేక్ వెంకటస్వామి వినతిపత్రంపై సానుకూలంగా స్పందించి, భీమారం మండలానికి ప్రత్యేక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా భీమారం--కొత్తపల్లి బీటీ రోడ్డుపై ప్యాచ్ వర్కులు చేపట్టడం, అర్కేపల్లి గ్రామం వద్ద కల్వర్టు నిర్మించడం, కొత్తపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. దీనిపై మంత్రి వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రం మంజూరుతో పాటు రోడ్డు మరమ్మతులు, కల్వర్టు నిర్మాణ పనులు కూడా త్వరలోనే ప్రారంభించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో భీమారం గ్రామపంచాయతీ సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోడేటి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉష్కమల్ల శ్రీనివాస్, పున్నం చందు, మాజీ జడ్పీటీసీలు జర్పుల రాజ్‌కుమార్, తిరుమల లక్ష్మణ్, మోహన్ రెడ్డి, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అన్నమొల్ల అశోక్, ఐఎన్‌సీ యువజన అధ్యక్షుడు బుక్యా రాజ్‌కుమార్ తదితరులతో పాటు భీమారం మండల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భీమారం మండల అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## సంపాదకీయం...

# స్వయంకృషి.. 35 ఏళ్ల సేవా ప్రస్థానం

మేధో వైకల్యాలున్న (ఇంటెలెక్చువల్ డిసెబిలిటీస్) వ్యక్తుల సాధికారత కోసం మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థ 'స్వయంకృషి' ఈ ఏడాది తన 35 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని జరుపుకుంటోంది. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా విద్యా కార్యక్రమాలు, వృత్తి నైపుణ్యాల శిక్షణ, స్వతంత్ర జీవన నైపుణ్యాల అభివృద్ధి వంటి సమగ్ర కార్యక్రమాల ద్వారా మేధో వైకల్యాలున్న వారికి అండగా నిలుస్తూ దేశంలోనే ఆదర్శ సంస్థగా గుర్తింపు పొందింది. ఈ రంగంలో ప్రముఖ నిపుణురాలిగా పేరొందిన మంజుల కల్యాణ్ 1991లో ఈ సంస్థను స్థాపించారు. ప్రత్యేక అవసరాలున్న ప్రతి ఒక్కరికీ సమాన విద్యా అవకాశాలు, వ్యక్తిగత అభివృద్ధికి అవసరమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో 'స్వయంకృషి' తన ప్రయాణాన్ని ప్రారంభించింది. మేధో వైకల్యాలున్న వారి సంక్షేమంతోపాటు మహిళల సాధికారతకు కూడా మంజుల కల్యాణ్ విశేషంగా కృషి చేస్తున్నారు. సంస్థలోనే కాకుండా ఇతర రంగాల్లోనూ అనేక మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. , సమాజంలో వారిని భాగస్వాములుగా తీర్చిదిద్దడం వంటి అంశాల్లో 'స్వయంకృషి' దేశం లో ముందంజలో నిలిచింది. ముఖ్యంగా 'గ్రూప్ హోమ్స్' భావనను భారత్‌లో ప్రోత్సహించడంలో, తెలంగాణతో పాటు ఇతర ప్రాంతాల్లో సమ్మిళిత సమాజం (ఇన్‌క్లూజన్) కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. 18 ఏళ్లు దాటిన మేధో వైకల్యాలున్న బాలికల కోసం పాఠశాల, వసతి గృహాన్ని నిర్వహిస్తున్న ఈ సంస్థ, ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధంతో ప్రత్యేక విద్యలో బిఎడ్ కోర్సును కూడా అందిస్తోంది. త్వరలోనే మాస్టర్స్ కోర్సును ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈశాన్యం మునక ఇక్కడ నుంచి బిఎడ్ పూర్తి చేసిన విద్యార్థుల్లో చాలా మంది విదేశాల్లో ఉద్యోగాలు పొందుతున్నారు. మేధో వైకల్యాలున్న వారి సంక్షేమం కోసం చేసిన విశేష సేవలకు గాను సంస్థ వ్యవస్థాపకురాలు మంజుల కల్యాణ్ అనేక జాతీయ పురస్కారాలను అందుకున్నారు. ముఖ్యంగా 1991లోనే 'గ్రూప్ హోమ్స్' భావనను ప్రవేశపెట్టి దేశంలో వినూత్న పునరావాస విధానానికి శ్రీకారం చుట్టారు. అనంతరం 2007లో భారత ప్రభుత్వం 'ఇన్‌క్లూజన్ యాక్ట్' ద్వారా ఈ భావనకు చట్టబద్ధ గుర్తింపు ఇచ్చింది. ఈ వినూత్న సేవలకు గుర్తింపుగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం చేతుల మీదుగా 'దివ్యాంగుల సంక్షేమానికి జాతీయ పురస్కారం' అందుకున్నారు. అలాగే 2018లో మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు చేతుల మీదుగా 'ఉత్తమ వ్యక్తిగత నిపుణురాలు' జాతీయ పురస్కారాన్ని స్వీకరించారు. ప్రత్యేక విద్యలో బిఎడ్ కోర్సు కోసం రెండు పుస్తకాలను రచించిన మంజుల కల్యాణ్, యూనిసెఫ్ ఆర్థిక సహకారంతో రూపొందించిన అభ్యాస వైకల్యాలపై నాలుగు శిక్షణ మాన్యువల్లకు సహ రచయితగా కూడా వ్యవహరించారు. 'స్వయంకృషి' తన కార్యకలాపాలను జవహర్‌నగర్‌లోని చెన్నాపూర్‌లో ఉన్న ఐదు ఎకరాల విస్తీర్ణంలోని నూతన ప్రాంగణానికి మార్చింది. ఈ క్యాంపస్‌లో మేధో వైకల్యాలున్న పిల్లల కోసం తరగతి గదులు, సుమారు 70 మంది బాలికలకు ప్రత్యేక వసతి గృహం, ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ విభాగాలు, రోజూ సుమారు 150 మందికి ఆహారం అందించే విశాలమైన వంటశాల, భోజనశాల, ప్రత్యేక విద్యలో బిఎడ్ కళాశాలతోపాటు త్వరలో ప్రారంభం కానున్న ఎంఎడ్ కోర్సుకు అవసరమైన సౌకర్యాలు ఉన్నాయి. ఈ సంస్థలో సుమారు 70 మంది సిబ్బంది పనిచేస్తుండగా, వారిలో ఎక్కువ మంది సమీప గ్రామాలకు చెందిన మహిళలే. వివిధ విభాగాల్లో వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించారు.

# పూర్తికావచ్చిన సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి

## తుదిదశకు మూసారాం బాగ్ బ్రిడ్జి పనులు

## పనులను పర్యవేక్షించన మంత్రులు

**హైదరాబాద్,**

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులలో భాగమైన సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యాయని హైదరాబాద్ ఇన్-ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి అజారుద్దీన్‌తో కలిసి నూతనంగా రూపుదిద్దుకున్న సైదాబాద్ స్టీల్ బ్రిడ్జితో పాటు తుది దశకు చేరుకున్న మూసారాంబాగ్ బ్రిడ్జి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా, కాలేరు వెంకటేష్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తదితర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సుమారు రూ.680 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఆధునిక స్టీల్ బ్రిడ్జి చంచల్‌గూడ జైలు ప్రాంగణం నుంచి ఓవైసీ ఆస్పత్రి వరకు, అలాగే మరోవైపు చంపాపేట వైపు సులభంగా వెళ్లేలా మెరుగైన కనెక్టివిటీని అందిస్తుంది. అతిత్వరలోనే ఈ వంతెనను రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే సైదాబాద్, సంతోష్‌నగర్, చంచల్‌గూడ, చంపాపేట తదితర ప్రాంతాల ప్రజలకు సుదీర్ఘకాలంగా వేధిస్తున్న ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం లభించడమే కాకుండా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. అలాగే మూసారాంబాగ్ వద్ద నిర్మిస్తున్న వంతెన పనులు సైతం చివరి ఘట్టానికి చేరుకున్నాయని, రాకపోకలకు వీలుగా అప్రోచ్ రోడ్ల విస్తరణను వేగవంతం చేశామని తెలిపారు. నగరంలో నానాటికీ పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చేపట్టిన బ్రిడ్జి పనులతో పాటు పెండింగ్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, ప్రజా రవాణాను మరింత మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రాధాన్యమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట



# కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్ల విశ్వరూపం

స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్ల విజయ పరంపర కొనసాగుతోంది. శనివారం జరిగిన బాక్సింగ్ ఈవెంట్లలో ఇద్దరు బాక్సర్లు.. నిమిషాల వ్యవధిలో రెండు స్వర్ణ పతకాలను సొంతం చేసుకున్నారు. మొత్తంగా సుమారు గంట వ్యవధిలో భారత బాక్సర్లు మూడు పతకాలు సాధించి క్రీడాభిమానులను మురిపించారు. మహిళల విభాగంలో ప్రీతి పవార్ , జైస్మిన్‌లు పసిడి పతకాలతో మెరవగా, పురుషుల విభాగంలో జాదుమణి సింగ్ రజత పతకాన్ని ముద్దాడి భారత్ పతకాల పట్టికను మరింత ముందుకు తీసుకెళ్లారు. మహిళల విభాగంలో 22 ఏళ్ల యువ బాక్సర్ ప్రీతి పవార్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఫైనల్ పోరులో చురుకైన కదలికలు, శక్తివంతమైన పంచ్‌లతో ప్రత్యర్థిపై విరుచుకుపడి విజయాన్ని అందుకుంది. ఈ కామన్వెల్త్ గేమ్స్ 2026 బాక్సింగ్ విభాగంలో భారత్‌కు మొట్టమొదటి స్వర్ణ పతకాన్ని అందించిన బాక్సర్‌గా ప్రీతి పవార్ నిలిచింది. ఫైనల్‌లో కెనడాకు చెందిన స్కార్లెట్ సవన్నా డెల్గాడోను ప్రీతి 5-0 తేడాతో మట్టికరిపించింది. దీంతో ప్రీతి పవార్ ఫైనల్ మ్యాచ్‌ను వన్ సైడ్ చేసేసింది.ప్రీతి ఇచ్చిన జోష్‌తో బరిలోకి దిగిన ప్రపంచ ఛాంపియన్, ఆర్మీ బాక్సర్ జైస్మిన్ లంబోరియా తన అనుభవాన్నంతా ఉపయోగించి రింగ్‌లో ప్రత్యర్థికి చుక్కలు చూపించింది. పంచ్‌ల వర్షం కురిపిస్తూ ఏకపక్షంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఫైనల్‌లో నార్తర్న్ ఐర్లాండ్‌కు చెందిన మైఖేలా వాల్ష్‌పై జైస్మిన్ ఏకంగా 5-0 తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో నిమిషాల వ్యవధిలోనే భారత్ ఖాతాలో రెండు స్వర్ణాలు చేరాయి. జైస్మిన్ సాధించిన ఈ విజయంతో కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారతదేశం సాధించిన మొత్తం స్వర్ణ పతకాల సంఖ్య 7కు చేరుకుంది. మరోవైపు పురుషుల ఫైనల్లో పోరాడిన భారత బాక్సర్ జాదుమణి సింగ్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో చివరి వరకు పోరాడినప్పటికీ, స్వల్ప తేడాతో విజయాన్ని చేజార్చుకొని రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. మొత్తంగా గంట వ్యవధిలోనే భారత్ రెండు స్వర్ణాలు, ఒక రజతం సాధించింది.

# కామన్వెల్త్ గేమ్స్‌లో మెరిసిన సీమా కళీరామన్

## మహిళల డిస్కస్ త్రో విభాగంలో కాంస్య పతకం

## భారత్‌కు అథ్లెటిక్స్‌లో లభించిన నాలుగో పతకం




గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో మహిళల డిస్కస్ త్రో విభాగంలో సీమా కాంస్య పతకం సాధించి, భారత అథ్లెటిక్స్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. భారత సైన్యంలో పనిచేసిన మాజీ బాస్కెట్‌బాల్, జావెలిన్ త్రో క్రీడాకారుడి కుమార్తె అయిన ఈ 27 ఏళ్ల అథ్లెట్, కామన్వెల్త్ వేదికపై అద్భుత ప్రదర్శనతో మూడో స్థానంలో నిలిచారు. ఈ టోర్నీలో భారత్‌కు అథ్లెటిక్స్‌లో లభించిన నాలుగో పతకం ఇది. ఈ పోటీలో సీమా ప్రయాణం సులువుగా ఏమీ సాగలేదు. మొత్తం ఆరు ప్రయత్నాల్లో పలుమార్లు డిస్కస్ పక్కనే ఉన్న నెట్‌కు తగలడంతో నాలుగు త్రోలు ఫౌల్ అయ్యాయి. అయినప్పటికీ, ఒత్తిడికి లోనుకాకుండా కేవలం రెండు చెల్లుబాటు అయ్యే త్రోలతోనే తన నిలకడను చాటుకుని, కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. క్రీడా రంగంలో సాధారణంగా పెళ్లి, ప్రసూతి తర్వాత మహిళా అథ్లెట్ల కెరీర్ ముగుస్తుందనే అభిప్రాయం ఉంటుంది. కానీ సీమా విషయంలో 'మాతాత్వం' ఒక అడ్డంకిగా కాకుండా, ఆమె కెరీర్‌ను సరికొత్త మలుపు తిప్పిన అంశంగా మారింది. 2022లో ఆమె కుమారుడు రుద్ర జన్మించకముందు సీమా వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన 48.08 మీటర్లుగా ఉండేది. ప్రసూతి విరామం తర్వాత 11 నెలల పాటు క్రీడలకు దూరంగా ఉన్న ఆమె, 2024లో బలమైన పునరాగమనం చేసి తన మార్కును 57.19 మీటర్లకు మెరుగుపరుచుకున్నారు. ఈ ఏడాది భువనేశ్వర్‌లో జరిగిన ఇండియన్ ఛాంపియన్‌షిప్‌లో ఏకంగా 59.73 మీటర్ల దూరానికి డిస్కస్ విసిరి కెరీర్ బెస్ట్ రికార్డును నమోదు చేశారు.మె భర్త, కోచ్ రవీందర్ కళీరామన్ కూడా జాతీయస్థాయి (యు-18, యు-20) డిస్కస్ త్రో ఛాంపియన్ కావడం విశేషం. ఆయన శిక్షణలోనే సీమా శిక్షణ పొందుతున్నారు. ఒకవైపు క్రీడల్లో రాణిస్తూనే, భివానీలోని చౌదరి బన్సీలాల్ విశ్వవిద్యాలయం నుంచి ఆమె ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. సీమా కామన్వెల్త్ పతక ప్రయాణం అనేక ఆటంకాలతో సాగింది. తీవ్రమైన మోకాళ్ల గాయం కారణంగా ఆమె దాదాపు మూడు సంవత్సరాలకు పైగా క్రీడలకు దూరమయ్యారు. ఆమె కెరీర్ ముగిసిపోయిందనుకున్న వేళ, పట్టుదలతో పునరావాసం పొంది, మళ్లీ జాతీయస్థాయిలో వెలుగులోకి వచ్చారు. 2025 జాతీయ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన సీమా, ఆ తర్వాత జాతీయ టైటిల్‌తో పాటు 2026 సౌత్ ఆసియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచారు. ఈ విజయాల పరంపర ఆమెను 2026 ఆసియా గేమ్స్ మరియు కామన్వెల్త్ గేమ్స్‌కు ఎంపిక అయ్యేలా చేసింది. గాయం నుంచి కోలుకుని, అమ్మగా మారి, పరిశోధకురాలిగా కొనసాగుతూ అంతర్జాతీయ పతకాన్ని ముద్దాడిన సీమా కళీరామన్ విజయం.. కష్టాల్లోనే ఛాంపియన్లు తయారవుతారని మరోసారి నిరూపించింది.

# 23 ఏళ్ల తర్వాత సౌతాఫ్రికాలో వన్డే ప్రపంచకప్..

వన్డే ప్రపంచకప్ 2027 టోర్నీకి సంబంధించిన 12 వేదికల వివరాలను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) అధికారికంగా ప్రకటించింది. 2027 వన్డే ప్రపంచకప్ టోర్నీకి సౌతాఫ్రికాతో పాటు జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న సంగతి తెలిసిందే. ఈ వన్డే సిరీస్‌లో మొత్తం 57 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ 57 మ్యాచ్‌లు 12 వేదికల్లో జరగనున్నాయి. ఇందులో సౌతాఫ్రికాలో 8 వేదికలు, జింబాబ్వేలో 3, నమీబియాలో ఒక వేదికను ఐసీసీ ఖరారు చేసింది. 2027 వన్డే ప్రపంచకప్ కోసం పూర్తిగా కొత్త ఫార్మాట్‌ను ప్రవేశపెట్టారు. కొత్తగా సూపర్ సిరీస్, సూపర్ 7 వంటి రౌండ్లను చేర్చారు. అంతర్జాతీయ వన్డేల్లో 12 నుంచి 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ప్రపంచకప్‌కు అర్హత సాధించడానికి సూపర్ సిరీస్ క్వాలిఫయర్స్‌లో ఆడుతాయి. ఇందులో గెలిచిన ఒక జట్టు మాత్రమే ప్రపంచకప్ లీగ్ దశకు అర్హత సాధిస్తుంది.ప్రధాన టోర్నీకి అర్హత సాధించిన 12 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజిస్తారు. ప్రతీ గ్రూప్‌లో 6 జట్లు ఉంటాయి. తమ గ్రూప్‌లో ఇతర జట్లతో ఒక్కోసారి తలపడుతాయి. ఇలా లీగ్ దశలో మొత్తం 30 మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతీ గ్రూప్ నుంచి టాప్ -3 టీమ్స్.. అలాగే రెండు గ్రూప్‌ల్లో కలిపి మెరుగైన ప్రదర్శన కనబర్చి మరో జట్టు సూపర్-7 దశకు అర్హత సాధిస్తోంది. సూపర్ 7లో రౌండ్ రాబిన్ పద్ధతిలో మొత్తం 21 మ్యాచ్‌లు జరుగుతాయి.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**బీజేపీ కార్మిక శాఖ కో-కన్వీనర్ బద్రి దేవేందర్ పటేల్ డిమాండ్**



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 05**

రాష్ట్రంలోని విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేపీ కార్మిక శాఖ కో-కన్వీనర్ బద్రి దేవేందర్ పటేల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవ్ రెడ్డి సూచనల మేరకు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ ఆదేశాలపై రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంథనిలోని జేఎన్‌టీయూలో బుధవారం భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో "బీజేపీ లడాయి--ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల గోస" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ బీటెక్ విభాగాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బద్రి దేవేందర్ పటేల్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం నిర్వీర్యమైందని, సుమారు రూ.15 వేల కోట్ల బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు ఫీజులు చెల్లించలేక చదువు, ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని అన్నారు. ఫీజు బకాయిల కారణంగా విద్యాసంస్థలు సర్టిఫికెట్లను నిలిపివేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల తరపున బీజేపీకి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అలాగే బీజేపీ టోల్‌ఫ్రీ నంబర్‌కు విద్యార్థులతో మిస్ కాల్స్ ఇప్పించి, ఆన్‌లైన్ నమోదు ద్వారా సంఘీభావం ప్రకటించామని చెప్పారు.ప్రభుత్వం వెంటనే రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, బకాయిల కారణంగా నిలిచిపోయిన సర్టిఫికెట్లను తక్షణమే అందజేయాలని, విద్యార్థుల చదువు, ఉద్యోగ అవకాశాలు దెబ్బతినకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో బకాయిలు పేరుకుపోకుండా ప్రతి ఏడాది గడువులోపు చెల్లింపులు జరిగేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. లేనిపక్షంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు రామగిరి అఖిల్, చిప్పకుర్తి సతీష్, హరీష్ రావు, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసమాఖ్య భవనాన్ని పూర్తి చేయాలని వినతి

**రొంపికుంట కనకదుర్గ గ్రామసమాఖ్య సభ్యుల డిమాండ్**



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 05**

కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామంలోని కనకదుర్గ గ్రామసమాఖ్య భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని గ్రామసమాఖ్య సభ్యులు గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామసభ సందర్భంగా ఈ వినతిని అందజేశారు.గ్రామసమాఖ్య వివోలు వి. సౌజన్య, ఎం.డి. సల్మ మాట్లాడుతూ, గతంలో భవనానికి పునాదులు వేసి స్తంభాలు నిర్మించి పైకప్పుకు రేకులు అమర్చినప్పటికీ, గోడలు, కిటికీలు, తలుపులు, మరుగుదొడ్డి తదితర పనులను పూర్తి చేయకుండా మధ్యలోనే నిలిపివేశారని తెలిపారు. రెండు సంవత్సరాలు గడిచినా భవనం పూర్తికాకపోవడంతో గ్రామసమాఖ్య కార్యకలాపాలు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.రొంపికుంట కనకదుర్గ గ్రామసమాఖ్య పరిధిలో 70 సంఘాలు, సుమారు 700 మంది మహిళా సభ్యులు ఉన్నారని, భవనాన్ని పూర్తిస్థాయిలో నిర్మించి వినియోగంలోకి తీసుకువస్తే మహిళలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. అలాగే గ్రామసమాఖ్యలో మరో వివోను నియమించాలని కోరారు.భవన నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి గ్రామసమాఖ్య వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని సర్పంచ్‌ను కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఏ. గుమ్మడి దేవిక, గ్రామసమాఖ్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

**గ్రామసభలో సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ పిలుపు**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 05**

కమాన్‌పూర్ గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించి అభివృద్ధి పనులపై సమీక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో రహదారుల నిర్మాణంతో పాటు ఎక్స్‌రోడ్ వద్ద బస్సు షెల్టర్ నిర్మాణం, పెంచికలపేట రహదారి పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు సమీకరించి గ్రామాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధి కార్యక్రమాల విజయవంతానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్‌పీడీసీఎల్ కమాన్‌పూర్ సెక్షన్ ఏఈ తూర్పాటి స్వామి, వార్డు సభ్యులు పంజా సాయిరాం, పచ్చునూరి రాజ్‌కుమార్, బోగే లక్ష్మి, మేరుగు కుమార్, గోడిసెల లింగస్వామి, తూటి రాజు, పంచాయతీ కార్యదర్శి రాము, జీపీఓ రాజేందర్, లైన్‌మన్ ఓదెలు, ఏఈఓ నవీన్, ఏఎన్‌ఎం శ్రీలత, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, వివోలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సర్వోత్తమ రెడ్డి పుట్టినరోజు కానుకగా : రక్త దానం చేసిన అభిమానులు





**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, ఆగస్టు 05**

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చెరుకు సరోత్తమ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని భీమారం ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రాంగణంలో తన అభిమానులు రక్త దాన శిబిరాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్ గారు ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని కొనియాడారు. ఈ శిబిరంలో మొత్తం 30 మంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకుకు అందజేయడం జరిగింది. ఈ రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు, అలాగే తలసేమియా మరియు సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ రక్తదాన శిబిరంలో క్యాంపు ఆర్గనైజర్లుగా వ్యవహరించి, స్వయంగా రక్తదానం చేసి నాయకత్వం వహించిన వారిలో నల్లాల రాజలింగు , పోడెటీ రవి, కట్ట నాగరాజు, దాసరి ప్రకాష్, జరుపుల రాజ్కుమార్, కొత్త సత్తిరెడ్డి, ఆవుల సురేష్ , పుష్కమల్ల పున్నం చందు, పుష్కమల్ల శ్రీనివాస్, గంగనేని శేఖర్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ మేనేజ్‌మెంట్ కమిటీ మెంబర్ కాసర్ల శ్రీనివాస్ , క్యాంపు వైద్యుడు / బ్లడ్ బ్యాంక్ వైద్యుడు డాక్టర్ ప్రేమ్ సాయి, బ్లడ్ బ్యాంక్ సూపర్‌వైజర్ విజయ్, సిస్టర్ లావణ్య, హరీష్ మరియు స్థానిక నాయకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పుట్టిన బిడ్డకు ముర్రుపాలే శ్రేష్ఠం

**తల్లి పాల వారోత్సవాల్లో సర్పంచ్ బొంగోని సదయ్య గౌడ్**



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 05**

పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రుపాలే శ్రేష్ఠమైన ఆహారమని పేరపల్లి గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య గౌడ్ అన్నారు. కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామంలో మంగళవారం తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఇద్దరి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలను తప్పనిసరిగా ఇవ్వాలని, తొలి ఆరు నెలల పాటు తల్లి పాలే శిశువుకు సంపూర్ణ ఆహారం, అమృతంతో సమానమని వివరించారు. తల్లి పాలు శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంచి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడతాయని చెప్పారు.అనంతరం లబ్ధిదారులకు గుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిశ్రీ, డాక్టర్ సంగీత, ఫీల్డ్ అసిస్టెంట్ పోల్దసరి రవి, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, బాలింతలు పాల్గొన్నారు.

## రైతులకు బహు ఆదాయం అందించే పంట ఆయిల్‌పామ్

**పరాగసంపర్కం మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు: ఉద్యానవన అధికారి జ్యోతి**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 05**

ఆయిల్‌పామ్ సాగు రైతులకు అధిక ఆదాయాన్ని అందించే పంట అని ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి తెలిపారు. రామగుండం, మంథని డివిజన్‌ల పరిధిలో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు ఆమె పలు సూచనలు చేశారు.ఆయిల్‌పామ్ పంటలో పరాగసంపర్కం జరగడానికి అత్యంత కీలకమైన వీవిల్స్ (పరాగసంపర్క కీటకాలు) ఈ ఏడాది వేసవిలో తీవ్ర ఎండల కారణంగా తగిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని తెలిపారు. దీంతో ప్రస్తుతం ప్రారంభ దశలో ఏర్పడుతున్న గెలలకు సరైన పరాగసంపర్కం జరగక అభివృద్ధి మందగిస్తున్నట్లు వివరించారు.ఎల్-నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవడం వల్ల కూడా వీవిల్స్ సంఖ్య పెరగడంలో ఆలస్యం ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ పరిస్థితి పెద్దపల్లి జిల్లాతో పాటు పలు ప్రాంతాల్లో కనిపిస్తోందని తెలిపారు.ఈ సమస్య పరిష్కారానికి ఇప్పటికే వీవిల్స్ సమృద్ధిగా ఉన్న ఇతర జిల్లాల్లోని పెద్ద ఆయిల్‌పామ్ తోటల నుంచి కీటకాలను సేకరించి, రామగుండం, మంథని డివిజన్‌ల పరిధిలోని ఆయిల్‌పామ్ తోటల్లో వచ్చే రెండు నుంచి మూడు వారాల్లో విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల వీవిల్స్ సంఖ్య క్రమంగా పెరిగి పరాగసంపర్కం మెరుగుపడి గెలల దిగుబడి పెరిగే అవకాశం ఉందని చెప్పారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా తమ ఆయిల్‌పామ్ తోటల్లో నీటి యాజమాన్యం, ఎరువుల





నిర్వహణను సక్రమంగా చేపట్టాలని, ఉద్యానవన శాఖ అధికారులు, కంపెనీ ఫీల్డ్ సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఉద్యానవన అధికారి జ్యోతి కోరారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు

**ట్రాఫిక్ నిబంధనల అమలులో రాజీ లేదన్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 05**


రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజల సురక్షిత ప్రయాణమే ప్రధాన లక్ష్యంగా రోడ్డు భద్రతా నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన రవాణా శాఖ (ఆర్టీఏ), లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ఇసుక, బొగ్గు, యాష్ తదితర లోడ్లను తరలించే వాహనాలు తప్పనిసరిగా టార్పాలిన్ కవర్లతో కప్పి తరలించాలని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని వాహన యజమానులు, డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రయాణికులు, పాఠశాల, కళాశాల విద్యార్థులను తరలించే ఆటోలు, ఇతర రవాణా వాహనాల్లో అనుమతించిన పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని పేర్కొన్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘించే వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్‌బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపడం, నంబర్ ప్లేట్ లేని వాహనాల వినియోగం, మైనర్ల చేత వాహనాలు నడిపించడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో సహాయం అందించే రహ్-వీర్ పథకంతో పాటు ప్రమాదం జరిగిన తొలి గంట అత్యంత కీలకమైన గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై వాహనదారులు, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసు శాఖ, రవాణా శాఖతో పాటు సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజల్లో బాధ్యతాయుతమైన అవగాహన పెంపొందించేలా నిరంతరం చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. ఈ సమావేశంలో ం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, మంచిర్యాల డీటీఓ గోపీకృష్ణ, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హసన్, మంచిర్యాల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, రామగుండం, పెద్దపల్లి, మంచిర్యాల అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఎస్ఐలు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**కమాన్‌పూర్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కోఆర్డినేటర్**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 05**

పెద్దపల్లి జిల్లా 108 అంబులెన్స్ కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి రామగిరి, కమాన్‌పూర్ మండలాల పరిధిలో సేవలందిస్తున్న 108 అంబులెన్స్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్వహించిన ఈ తనిఖీలో అంబులెన్స్‌లోని వైద్య పరికరాలు, ఔషధాలు, సేవల పనితీరు, నిర్వహణ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యవసర కేసులు వచ్చిన వెంటనే స్పందిస్తూ సమయస్ఫూర్తితో సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. రోడ్డు ప్రమాదాలు, గర్భిణీల ప్రసవ సమయాలు, వర్షాకాలంలో పెరుగుతున్న తీవ్రమైన జ్వరాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజలకు నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు అందించడం 108 సేవల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సుమన్, పైలెట్ రఘుపతి పాల్గొన్నారు.



# మంత్రి వివేక్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు



**అర్జున సమాచారం చెన్నూరు నియోజకవర్గం**

చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనుల పురోగతి, సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు.చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**అధికారులకు ఆదేశాలు**

ఈ సమీక్ష సమావేశంలో అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, వివిధ శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై అధికారులతో మంత్రి చర్చించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.

# పెండింగ్ ఉపకార వేతనాలు తక్షణమే విడుదల చేయాలి.

## విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్!



**అర్జున్ సమాచారం జులై 05 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

మంచిర్యాల, ఆగస్టు 05 గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, చేరాల వంశీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం విద్యార్థుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థులకు చెల్లించాల్సిన ఉపకార వేతనాలు, ఫీజు బకాయిలు సుమారు తొమ్మిది వేల కోట్ల రూపాయలకు పైగా పేరుకుపోయాయని పేర్కొన్నారు.ఫీజు బకాయిలు విడుదల కాకపోవడంతో ఇంజినీరింగ్, వైద్య, స్నాతకోత్తర, డిగ్రీ కళాశాలల్లో చదువు పూర్తి చేసిన విద్యార్థులు తమ విద్యా ధ్రువపత్రాల కోసం ప్రైవేటు కళాశాలల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బకాయి ఫీజులు చెల్లించనిదే ధ్రువపత్రాలు ఇవ్వబోమని కొన్ని కళాశాలల యాజమాన్యాలు చెబుతున్నాయని, దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి పెండింగ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆలస్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సమావేశంలో సాయితేజ, ప్రణయ్, బచ్చుల జశ్వంత్, ఆత్రం రమేష్, కుర్సింగ పవన్, భీషణ్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# భీమారం పిహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, ఆగస్టు 05**

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ భీమారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ను ఆకస్మికంగా సందర్శించి తగు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని అదేవిధంగా ఉపకేంద్రములు గ్రామాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరములను ఏర్పాటు చేయాలని, మందుల వివరములు ఈ ఔషధీపోటల్లో నమోదు చేయాలని ఆదేశించినారు.



అదేవిధంగా అత్యవసర మందులు కీటక జనిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మలేరియా కిట్లు ,డెంగ్యూ ఆర్డీసీటీలు అందుబాటులో ఉంచుకోవాలని చూచించారు. ప్రతి వారంలో రెండు రోజులపాటు ఫ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించినారు. 14 సంవత్సరములు నిండిన ఆడపిల్లలకు హెచ్పీవీ వ్యాక్సినేషన్ ఇప్పించాలని, అదేవిధంగా అసంక్రమణ వ్యాధులు 30 సంవత్సరాల పైబడిన వారందరికీ పరీక్షలు చేసి మందులు అందజేయాలని,మాతా శిశు సంరక్షణ ,గర్భవతుల నమోదు గర్భవతులకు పరీక్షలు ఆసుపత్రిలో ప్రసవాలు నా సాధారణ ప్రసవాలు చేయాలని వందశాతం టీకాలు ఇప్పించాలని ఆదేశించినారు.



# సెప్టెంబర్ 30లోపు ఉద్యోగుల సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

## పెండింగ్ ఉద్యోగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీర్మానం!

**అర్జున్ సమాచారం జులై 05 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

మంచిర్యాల, ఆగస్టు 05:మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో భవనంలో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సాధారణ సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలోని నాన్ గెజిటెడ్ ఉద్యోగులందరూ సెప్టెంబర్ 30లోపు సభ్యత్వ నమోదు పూర్తి చేసి రాష్ట్రంలోనే వంద శాతం లక్ష్యాన్ని సాధించి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల వ్యవధిలో ఆరు వేల కోట్ల రూపాయలు విడుదల చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) సేవలను అభినందించారు. సమావేశంలో ఉద్యోగుల పలు సమస్యలపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఆరు కరవు భత్యాల విడుదల, వేతన సవరణ



సంఘం సిఫార్సుల అమలు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, ఉద్యోగుల ఆరోగ్య కార్డును కుటుంబ సభ్యులందరికీ వర్తింపజేయడం, కార్పొరేషన్ పరిధిలో పనిచేసే ఉద్యోగులకు పదిహేడు శాతం ఇంటి అద్దె భత్యం మంజూరు చేయడం, మిగిలిన ఉద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ తీర్మానాలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు.ఇటీవల జైపూర్ మండల అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన శ్రీపతి బాపురావును జిల్లా కమిటీ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపింది. జిల్లా కమిటీలో ఖాళీగా ఉన్న ఉపాధ్యక్ష పదవికి సహ ఎంపిక విధానంలో నడిమెట్ల సత్యనారాయణను ఎన్నుకొని సన్మానించారు.సమావేశంలో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాణి అంజయ్య, తిరుపతి, రామ్ కుమార్, నరేందర్, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభ, పద్మలత, క్రీడల కార్యదర్శి కుమార్, మంచిర్యాల విభాగం అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, మందమర్రి విభాగం అధ్యక్షుడు సుమన్, లక్సెట్టిపేట విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్, బెల్లంపల్లి విభాగం కార్యదర్శి క్రాంతితో పాటు పలువురు పాల్గొన్నారు

# తల్లిపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం -- మాజీ ఎంపీపీ,లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి





**అర్జున్ సమాచారం. ఆగస్టు 5 /ముత్తారం. ప్రతినిధి**

తల్లిపాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని,ప్రతి శిశువుకు జననం నుంచి తల్లిపాలు తప్పనిసరిగా అందించాలని మాజీ ఎంపీపీ,లక్కారం గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమౌళి అన్నారు.బుధవారం ముత్తారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం--2లో నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు సహజసిద్ధమైన సంపూర్ణ ఆహారమని,పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడతాయని తెలిపారు.ప్రతి తల్లి తన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు అందించి, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రుక్మిణి,ఆశా కార్యకర్త కల్పన,గర్భిణీ , బాలింతలు,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ భవనాన్ని సందర్శించిన తహసిల్దార్ వాసంతి

## త్వరలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 05:**

కమాన్‌పూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని తహసిల్దార్ వాసంతి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత అంశాలపై ఆరా తీశారు. వారి



వెంట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గాండ్ల మోహన్ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా తహసిల్దార్ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతుండేదని తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో నూతన తహసిల్దార్ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని చెప్పారు. భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించడంతో పనులు వేగంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా నూతన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# తెలంగాణలో డయల్ 112 అత్యవసర సేవల ప్రారంభం

## ఒకే నంబర్‌తో 18 అత్యవసర సేవలు ప్రజలకు అందుబాటులోకి

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 05:**

తెలంగాణ రాష్ట్రంలో అత్యవసర సేవలను మరింత వేగంగా, సమర్థవంతంగా అందించేందుకు డయల్ 112 సేవలను రాష్ట్ర పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డీజీపీ సీవీ ఆనంద్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు అదనపు డీజీలు, పోలీసు కమిషనర్లు, సీఐడీ చీఫ్ చారుసిన్హా, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికా గోయల్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.డయల్ 112 సేవల ద్వారా పోలీసు, అగ్నిమాపక, వైద్య సేవలతో పాటు మొత్తం 18 అత్యవసర సేవలను ఒకే నంబర్‌పై ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో వేర్వేరు నంబర్లకు కాల్ చేయాల్సిన అవసరం లేకుండా, 112కు కాల్ చేస్తే సంబంధిత శాఖలకు సమాచారం చేరి వేగంగా స్పందించే విధంగా ఈ వ్యవస్థను రూపొందించారు. ప్రజలకు అత్యవసర సమయంలో సత్వర సేవలు అందించడమే ఈ వ్యవస్థ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డయల్ 112 సేవలతో అత్యవసర స్పందన మరింత సమర్థవంతంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఈనెల 20న సుల్తానాబాద్‌లో ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా నాలుగో మహాసభ

## కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి: వైవి రావు, కడారి సునీల్

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 05:**




ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా నాలుగో మహాసభ ఈ నెల 20న సుల్తానాబాద్‌లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వైవి రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ తెలిపారు. ఈ మహాసభను కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ మహాసభకు సీపీఐ జాతీయ నాయకుడు, ఉమ్మడి రాష్ట్రాల మాజీ శాసనసభ ఫ్లోర్ లీడర్ చాడ వెంకట్ రెడ్డి, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్, ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హాజరుకానున్నట్లు తెలిపారు.మహాసభలో గత కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించడంతో పాటు కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన ఉద్యమాలపై చర్చిస్తామని పేర్కొన్నారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘాలైన మధ్యాహ్న భోజన పథకం, ఆశ, అంగన్‌వాడీ, హమాలీ, ఐకేపీ, రైస్ మిల్లు, గోదాం, రైల్వే, పోస్టల్, ఎల్‌ఐసీ, ఎన్‌టీపీసీ, ఆర్టీసీ, సివిల్ సప్లై, సంఘటిత, అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అదే రోజు ఉదయం 10 గంటలకు సుల్తానాబాద్ ఐబీ నుంచి మహాసభ ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

# కుటుంబ కలహాలతో తండ్రి రాక్షసత్వం

## నాలుగేళ్ల కుమారుడుని బండకేసి కొట్టిన దుర్మార్గుడు

**హైదరాబాద్,**

నగరంలోని గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో కన్న తండ్రి.. నాలుగేళ్ల కుమారుడిపై దారుణంగా దాడి చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. తండ్రి సల్మాన్.. కొడుకు అర్మాన్‌ను ఓ పిల్లర్‌కు బలంగా కొట్టి నేలపై పడేశాడు. అంతటితో ఆగకుండా బాలుడిని లారీ కిందకు నెట్టేందుకు ప్రయత్నించాడు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు బాలుడిని కాపాడారు. తీవ్రంగా గాయపడిన అర్మాన్‌ను వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు గుడిమల్కాపూర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని నిందితుడు సల్మాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. సల్మాన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాలే ఈ దారుణానికి కారణమా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసుల విచారణ కొనసాగుతోంది.----------------

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక






# కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో కార్తీక్ సుబ్బరాజ్ 'డోరతి'..

కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ తన కెరీర్‌లో 10వ మైలురాయిగా తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక సినిమాకు 'డోరతి అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ చిత్రంలో జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, సనాంత్, రిషికాంత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ సందర్భంగా దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. ఇది తన మనసుకు చాలా దగ్గరైన కథ అని, ఎంతో కాలంగా తాను తెరకెక్కించాలనుకున్న ఈ సినిమా ఎట్టకేలకు నెరవేరిందని తెలిపారు. అది కూడా సంగీత మాంత్రికుడు ఇళయరాజా సంగీత దర్శకత్వంలో చేయడం తన జీవితంలో మరువలేని అనుభూతి అని పేర్కొన్నారు. ఈ సినిమా ప్రఖ్యాత టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (౧×ఖీఖీ) లో వరల్డ్ ప్రీమియర్‌గా అధికారికంగా ఎంపికైంది. జియో స్టూడియోస్, సిఖ్యా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై జ్యోతి దేశ్‌పాండే, గునీత్ మోంగా కపూర్, అచిన్ జైన్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ధమ్మమ్ ఫిలిమ్స్ కూడా ఈ నిర్మాణంలో భాగస్వామిగా ఉంది. తిరునావుక్కరసు సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి గణేష్ శివ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25, 2026 న ప్రపంచవ్యాప్తంగా భారీ థియేట్రికల్ విడుదలకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.





# ఉదయనిధి-త్రిష సినిమా వివాదం.. ?12 కోట్ల ఆఫర్‌ను నిజంగానే తిరస్కరించారా?

ఉదయనిధి స్టాలిన్ తాజా వ్యాఖ్యలు, వాటి చుట్టూ నెలకొన్న వివాదం, అరెస్టు, అనంతరం సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చలతో ఆయన పేరు మరోసారి వార్తల్లో నిలిచింది. ఇదే సమయంలో నటి త్రిష పేరు కూడా ఈ వ్యవహారంలో ప్రస్తావనకు రావడంతో, వీరిద్దరికి సంబంధించిన పాత వార్తలు మళ్లీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఉదయనిధి సినిమాలో నటించేందుకు త్రిష నిరాకరించారు , ?12 కోట్ల రెమ్యునరేషన్ ఆఫర్‌ను రిజెక్ట్ చేశారు అనే ప్రచారం మళ్లీ తెరపైకి వచ్చింది. 2018లో దర్శకుడు కే.ఎస్. అధియమాన్ దర్శకత్వంలో ఉదయనిధి స్టాలిన్ హీరోగా ఓ రొమాంటిక్-హారర్ సినిమా తెరకెక్కబోతుందనే వార్తలు వచ్చాయి. ఆ చిత్రంలో ఇద్దరు హీరోయిన్లు ఉంటారని, వారిలో ఒకరిగా త్రిషను ఎంపిక చేశారని పలువురు మీడియా సంస్థలు ప్రచురించాయి. అంతేకాకుండా ఆ సినిమాకు 'ఏంజెల్' అనే టైటిల్ కూడా ఖరారైనట్లు ప్రచారం జరిగింది

# సర్వైవల్ థ్రిల్లర్ చిరంజీవి

కికు యనమల, కశిష్‌ఖాన్ జంటగా నటిస్తున్న చిత్రం 'చిరంజీవి'. శుభసాయి వెంకట్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని దీప్తి నడిమింటి నిర్మిస్తున్నారు. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం గ్లింప్స్‌ని విడుదల చేశారు.డెక్స్ట్రోకార్డియా (కుడివైపు గుండె ఉండే అరుదైన పరిస్థితి) అనే వ్యాధితో బాధపడే చిరంజీవి అనే యువకుడి ప్రేమకథ ఇదని, సర్వైవల్ థ్రిల్లర్‌గా మెప్పిస్తుందని, కథలోని మలుపులు ఉత్కంఠను పంచుతాయని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: శేఖర్‌చంద్ర, రచన-దర్శకత్వం: శుభసాయి వెంకట్.



# అది మన చేతుల్లో ఉండదు!

ప్రెగ్నెన్సీ కారణంగా ప్రస్తుతం సినిమాలకు పూర్తిగా బ్రేక్‌నిచ్చి విశ్రాంతి తీసుకుంటున్నది అగ్ర కథానాయిక సమంత. అయితే సోషల్‌మీడియాలో మాత్రం యాక్టివ్‌గా ఉంటూ అభిమానులతో అప్‌డేట్స్‌ను పంచుకుంటున్నది. తాజాగా ఈ భామ ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలను షేర్ చేసింది. వీటికి తనదైన తాత్విక ధోరణిలో ఓ క్యాప్షన్‌ను జత చేసింది. 'సమయం ఎల్లప్పుడూ ఒకేలా ఉండదు. కొన్ని సార్లు మనల్ని పోరాటం వైపుకు నడిపిస్తుంది. కొన్నిసార్లు ఓపికతో ఎదురుచూసేలా చేస్తుంది.ఒక్కోసారి కొన్నింటిని వదిలేయాలని సంకేతాల్ని అందిస్తుంది. మనకు ఏ సమయం కావాలో ఎంచుకునే అవకాశం మన చేతుల్లో ఉండదు.



# మాయలేడీ విన్యాసాలు

రాకేష్ వర్రే హీరోగా నటిస్తూ నిర్మిస్తున్న చిత్రం 'మాయలేడీ'. ప్రశంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్‌తో సాగే లవ్‌స్టోరీ ఇదని, కథానాయిక పాత్ర భిన్న పార్శ్వాల్లో సాగుతుందని, యాక్షన్‌కు కూడా ప్రాధాన్యత ఉంటుందని మేకర్స్ తెలిపారు. గ్లింప్స్ చివరలో 'ఇప్పుడు నా లవ్‌స్టోరీలో విలన్ ఎవరో తెలుస్తున్నది' అంటూ హీరో చెప్పిన డైలాగ్ కథపై ఆసక్తినిరేకెత్తిస్తున్నది. మధుమిత, సర్కార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, నిర్మాణ సంస్థ: క్రేజీయాంట్స్ ప్రొడక్షన్స్, రచన-దర్శకత్వం: ప్రశంకర్.





# ఆషాడమాస గోరింటాకు వేడుకల్లో మహిళలతో సందడి చేసిన మనాలి ఠాకూర్

### హౌసింగ్ బోర్డు కాలనీలో మహిళలకు గోరింటాకు పెట్టి శు భాకాంక్షలు తెలిపిన మక్కన్ సింగ్ సేవా సమితి చైర్‌పర్సన్



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 05

రామగుండం శాసనసభ్యుడు ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, అప్పసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన ఆషాడమాస గోరింటాకు కార్యక్రమంలో మక్కన్ సింగ్ సేవా సమితి చైర్‌పర్సన్ మనాలి ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు స్వయంగా గోరింటాకు పెట్టి ఆషాడమాస శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహిళలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి క్షేమసమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. మహిళలు సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరి ప్రసాద్, 29వ డివిజన్ అధ్యక్షుడు పప్పి, నాయకుడు జావీద్, మహిళా నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్సకు రూ.2.50 లక్షల ఎల్‌వోసీ అందజేత

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో సాయిరాజ్‌కు వైద్య సహాయం

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 05




మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం దేవరాంపల్లి గ్రామానికి చెందిన చీమల సాయిరాజ్ (తండ్రి నర్సింహులు) అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2.50 లక్షల ఎల్‌వోసీ మంజూరైంది. ప్రస్తుతం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాయిరాజ్‌కు వైద్య ఖర్చుల కోసం సహాయం అవసరమని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2.50 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. అనంతరం హైదరాబాద్‌లోని మంత్రి శిబిర కార్యాలయంలో మంత్రి సహాయకులు సంబంధిత పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమ కుటుంబానికి అండగా నిలిచి వైద్య సహాయం అందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు చీమల సాయిరాజ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మంథని మాతా--శిశు కేంద్రంలో విజయవంతంగా రెండు సిజేరియన్ శస్త్రచికిత్సలు

### మాతా--శిశు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ రాజశేఖర్ రెడ్డి సూచన

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 05

మంథని మాతా--శిశు ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్ డాక్టర్ మామిడిపల్లి స్రవంతి, అనస్థీషియా నిపుణురాలు డాక్టర్ గుంట మౌనిక, శిశువైద్య నిపుణుడు డాక్టర్ చిలకలపల్లి నరేష్ ఆధ్వర్యంలో రెండు సిజేరియన్ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సల ద్వారా ఒక బాబు, ఒక పాప జన్మించగా, తల్లులు మరియు శిశువులు పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మంథని ఏరియా ఆసుపత్రి వైద్య సూపరింటెండెంట్ డాక్టర్ టి.వి. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో రెగ్యులర్ వైద్యులను నియమించడంతో మంథని ప్రాంత గర్భిణీలు, చిన్నారులకు ఎలాంటి ఖర్చు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు మాతా--శిశు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఎదురైతే నేరుగా వైద్య సూపరింటెండెంట్‌ను సంప్రదించాలని సూచించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో వైద్య సేవలు మెరుగుపడుతున్నాయని గర్భిణీలు, ఆశా కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



# రూ.17.09 లక్షల విలువైన 40.173 కిలోల గంజాయి ధ్వంసం





### మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాపై ఉక్కుపాదం: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 05

గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 81 ఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న 40.173 కిలోల ఎండు గంజాయితో పాటు 26 గంజాయి మొక్కలను న్యాయస్థానం అనుమతితో ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. న్యాయాధికారుల సమక్షంలో కేసు ప్రాపర్టీ నుంచి ఫోరెన్సిక్ పరీక్షల కోసం నమూనాలు సేకరించిన అనంతరం, కమిషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ఈదులగట్టెపల్లి గ్రామంలోని ఇన్‌సినిరేటర్‌లో గంజాయిని దహనం చేసినట్లు తెలిపారు. ధ్వంసం చేసిన గంజాయి, గంజాయి మొక్కల మొత్తం విలువ సుమారు రూ.17.09 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. అక్రమ లాభాల కోసం గంజాయి సాగు, రవాణా, నిల్వ, సరఫరా, విక్రయాలకు పాల్పడుతూ యువతను మత్తుకు బానిసలుగా మారుస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. స్థానిక పోలీసులు, స్పెషల్ డ్రగ్ కంట్రోల్ బృందాలు, నార్కోటిక్ విభాగం సంయుక్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయించినా, రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి విక్రయించే లేదా సేవించే వారి సమాచారాన్ని పోలీసులకు అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అవసరమైతే పీడీ చట్టం కింద కూడా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, జైపూర్ ఏసీపీ ఎ. వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ అనిల్, ఎస్ఐ వినీత తదితరులు పాల్గొన్నారు.

# ఇన్వెస్ట్‌మెంట్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 05








రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "సురక్షా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ" ఆగస్టు నెల సైబర్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గోదావరిఖనిలోని ఇల్లందు క్లబ్‌లో సింగరేణి హెచ్‌ఓడీ అధికారులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాక్, బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఓటీపీ--కేవైసీ మోసాలు, నకిలీ లింకుల ద్వారా జరిగే మోసాలు, కృత్రిమ మేధ ఆధారిత డీప్‌ఫేక్ మోసాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సైబర్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి, పాల్గొన్న వారితో సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం నమోదవుతున్న సైబర్ నేరాల్లో దాదాపు 30 శాతం ఇన్వెస్ట్‌మెంట్ మోసాలేనని, అధిక లాభాల పేరుతో సైబర్ నేరగాళ్లు ఉద్యోగులు, పదవీ విరమణ పొందినవారు, ఆర్థికంగా స్థిరపడిన వారినే లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజల వ్యక్తిగత సమాచారం, ఆన్‌లైన్ అలవాట్లు, సోషల్ మీడియా వినియోగాన్ని విశ్లేషించి ఆకర్షణీయమైన పెట్టుబడి ప్రకటనలతో ఉచ్చులోకి దింపుతున్నారని హెచ్చరించారు. తెలియని లింకులు, అనుమానాస్పద యాప్‌లు, అధిక లాభాల హామీలను నమ్మవద్దని సూచించారు. "ఈ విషయం ఎవరికీ చెప్పొద్దు" అని చెప్పే ప్రతిపాదనలు సైబర్ మోసాలకు సంకేతంగా భావించాలని, అలాంటి సందర్భాల్లో వెంటనే కుటుంబ సభ్యులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వచ్చిన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, త్వరగా ఫిర్యాదు చేస్తే నేరగాళ్లను గుర్తించి డబ్బు రికవరీ చేసే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సైబర్ భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మాట్లాడుతూ, పోలీసు శాఖ నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం సమయోచితమైందని అన్నారు. కృత్రిమ మేధ ఆధారిత డీప్‌ఫేక్ వీడియోలు, ఆడియోల ద్వారా జరుగుతున్న మోసాలపై ప్రతి ఉద్యోగికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఈ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, రామగుండం సైబర్ క్రైమ్ ఏసీపీ రంగారెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అఫ్జల్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, రాణా ప్రతాప్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, సైబర్ క్రైమ్ ఎస్ఐలు మారుతి, క్రాంతి, సింగరేణి హెచ్‌ఓడీ అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జంతర్ మంతర్ ఉద్యమానికి మంచిర్యాలలో సంఘీభావ దీక్ష

### సహారా బాధితుల బకాయిల చెల్లింపుపై కేంద్రం తక్షణం స్పందించాలని డిమాండ్.

అర్జున్ సమాచారం జులై 05 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:

మంచిర్యాల: ఆగస్టు:05న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కొనసాగుతున్న సహారా బాధితుల ఉద్యమానికి సంఘీభావంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ గాంధీ పార్కు ఆవరణలో బుధవారం ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా గడువు ముగిసినా తమకు రావాల్సిన డిపాజిట్ సొమ్ము అందక ఇబ్బందులు పడుతున్న సహారా బాధితులకు న్యాయం చేయాలని, సహారాలో సేవలందించిన లక్షలాది మంది సిబ్బందికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ దీక్ష చేపట్టారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు, సహారా బాధితుడు గజెల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షలో పలువురు బాధితులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, గడువు ముగిసిన డిపాజిట్లకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌లను కోరారు. సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న సహారా వ్యవహారానికి త్వరితగతిన పరిష్కారం చూపించి కోట్లాది మంది బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ కూడా సహారా బాధితుల సమస్యపై స్పందించి వారి పక్షాన నిలవాలని కోరారు. ప్రజాప్రతినిధులు పార్లమెంట్‌లో ఈ సమస్యను ప్రస్తావించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీక్ష సందర్భంగా సహారా బాధితుల ఐక్యత వర్ధిల్లాలని, తమ సొమ్మును వెంటనే చెల్లించాలని, బాధితుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో సహారా బాధితుడు పరిషే శ్రీనివాస్, న్యాయవాది కర్రె లచ్చన్నతో పాటు పలువురు బాధితులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.